గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎ.రాజశేఖర్ రెడ్డి

రిట్ పిటిషన్ నెంబరు.83/2015

**ఉత్తర్వు:**

ఇంటి నెంబరు.16-2-740/సి/16/సి, ఆస్ మాన్ గడ్, మలక్ పేట, *హైదరాబాదులో ఉన్న* పిటిషనర్ ఆస్తిని పడగొట్టే ప్రతిపాదనతో, 3వ మరియు 4వ ప్రతివాదులు తేది.08-10-2014, 05-11-2014 మరియు 17-11-2014 నాడు జారీ చేసిన ప్రకటనలు చట్ట విరుద్ధమనియు, నిరంకుశమైన చర్యగా, రిట్ ఆఫ్ మాండమస్ ద్వారా బహిర్గతము చేయగోరి, ఈ రిట్ ను దాఖలు చేసెను. ఫలితముగా అట్టి ప్రతిపాదనలతో కూడిన ప్రకటనలు కొట్టివేయాలని మనవి చేసెను.

పిటిషనర్ కేసు ఏమనగా, 325 చదరపు గజముల విస్తీర్ణము కలిగిన అస్ మాన్ ఘాట్ లో, ముంతాజ్ కాలనీలో దగ్గరగా, మలక్ పేట, హైదరాబాదులో ఉన్న మునిసిపల్ నెంబరు.16-2-740/సి/16/సితో ఉన్న ఇంటికి ఆమె సర్వహక్కులు గల యజమానురాలు. మరియు అట్టి ఇల్లు ఆమె ఆధీనములో ఉన్నది. తేది.12-06-2000 నాడు రిజిష్టర్ చేయబడిన క్రయ పత్రము ద్వారా ఆమెకు అట్టి హక్కు ప్రాప్తించెను. పిటిషనర్, ఆమె యొక్క నివాస భవనమును క్రమబద్ధము చేయమని ఇంతకు ముందే ఒక దరఖాస్తును జి.హెచ్.ఎమ్.సి. వారికిచ్చెను కాగా అది మూడవ ప్రతివాదిచే క్రమబద్ధము చేయబడెను.అలా ఉండగా 08-10-2014, 5-11-2014 మరియు 17-11-2014 తేదీలలో పిటిషనర్ యొక్క ఆస్తిలో కొంత భాగము పడగొట్టబడునని మూడవ ప్రతివాది ప్రకటనలను జారీ చేసెను.దీనికి అనుగుణముగా , తేది.22-12-2014 నాడు పిటిషనర్ తన సంజాయిషీలో భవనము క్రమబద్ధీకరణకు జి.హెచ్.ఎమ్.సి వారికి జరిమానా చెల్లించుటకు సిద్ధముగా నున్నానని తెలిపెను.పిటిషనర్ సంజాయిషీని పరిగణలోనికి తీసుకొనకుండా, ప్రతివాదులు ఆమె భవనమును పడగొట్టుచున్నారు.అదే సవాలు చేస్తూ, ప్రస్తుత రిట్ పిటిషన్ దాఖలు చేయబడింది.

పిటిషనర్ తరపు న్యాయవాది వాదన విన్నాను.

జి.హెచ్.ఎమ్.సి. చట్టములోని విభాగము 452 క్రింద 3వ ప్రతివాది జారీ చేసిన షోకాజ్ నోటీసుకు పిటిషనర్ సంజాయిషీ ఇచ్చినందున ప్రతివాదులు దానిని పరిశీలించి చట్ట రీత్యా తగిన

ఉత్తర్వులు ఇవ్వాలని, అంతవరకు పిటిషనర్ భవనమును పడగొట్టారని ప్రతివాది–కార్పొరేషన్ తరపు స్టాండింగ్ కౌన్సిల్ శ్రీ సి.దామోదర్ రెడ్డి మనవి చేసెను.

ప్రతివాది–కార్పొరేషన్ తరపు న్యాయవాది విన్నపము దృష్ట్యా, ఈ రిట్ పిటిషన్ పరిష్కరించబడెను.పిటిషనర్ ఇచ్చిన సంజాయిషీని ప్రతివాదులు పరిశీలించి, చట్టరీత్యా తగిన ఉత్తర్వులు జారీచేయాలని ఈ కోర్టు ప్రతివాదులను ఆదేశించెను.అప్పటి వరకు యధాస్థితిని ఇరువైపుల కక్షిదారులు అమలు చేయవలెను. అయిననూ,పిటిషనర్ సరియైన అనుమతిని మునిసిపల్ కార్పొరేషన్, హైదరాబాదు వారి నుండి తీసుకొనకుండా తదుపరి నిర్మాణమును చేపట్టరాదు.

ఈ రిట్ పిటిషన్ తదనుగుణంగా పరిష్కరించబడుతుంది.ఇతర పిటిషన్లు పెండింగ్ లో ఉంటే, అవి కూడా పరిష్కరించబడెను.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులు లేవు.

**న్యాయమూర్తి ఎ.రాజశేఖర్ రెడ్డి**

తేదీ: 18.02.2015